# మనం

## మెదక్ | సంగారెడ్డి సిద్దిపేట

సోమవారం | 20 | ఏప్రిల్ | 2026 | పేజీలు 5 | www.manamepaper.com




## జహిరాబాద్ లో దంచి కొట్టిన వర్షం

జహిరాబాద్ ఏప్రిల్ 19 మనం న్యూస్: జహీరాబాద్ పట్టణంలో ఆదివారంనాడు రాత్రి ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. తుఫాను గాలులతో కూడిన వర్షం సుమారుగా నలభై నిమిషాల పాటు కురిసింది. వర్షం పడక ముందు ఈదురుగాలులకు కొన్నిచోట్ల ఇళ్ళపై కప్పులు ఎగిసిపడినట్లు తెలియవచ్చింది. ఈ ఈదురు గాలులు బలంగా వీచటంతో పట్టణమంతా దుమ్ము ధూళితో నిండిపోయింది. అదే రోజు రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. మొత్తంగా ఆదివారం నాడు ఉదయం నుంచి సందేవేళ వరకు మండేఎండలతో ఉక్కపోత తో ఉక్కిరిబిక్కిరయిన స్థానికులు చల్లని గాలులతో కూడిన వర్షంతో ప్రజలకు ఉపశమనం లభించింది.



# మహిళా బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకం కాదు

## బీజేపీ దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

**డీ లిమిటేషన్‌తో కలిపి మహిళా బిల్లును ప్రవేశపెట్టడంలో బీజేపీ కుట్ర చేస్తోంది**

**కాంగ్రెస్ పార్టీ తొలి నుంచి మహిళల సాధికారతకు కట్టుబడి వుంది**

**వచ్చే సమావేశంలో మహిళా బిల్లును సెపరేట్ గా ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం**

**సంగారెడ్డిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి**

మహిళా బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకం అని బీజేపీ దుష్ప్రచారం చేస్తుంధని..గతంలోనే మహిళా బిల్లు ఆమోదం పొందేలా కాంగ్రెస్ పార్టీ చేసిందని..కేవలం బీజేపీ వాళ్లు దీనిని ఒక ఆయుధంగా మార్చుకోవాలని కుట్ర చేస్తున్నారని టి జి ఐ ఐ సిచైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆడజాలాక పాత గజ్జెలు అన్నట్లుగా ఉంది బిజెపి నాయకుల ధోరణి ఉందన్నారు. డీలిమిటేషన్ లో మహిళా బిల్లును కలపడమే ఇందుకు నిదర్శనం అన్నారు.

బీజేపీలో ఒక్కరినైనా ప్రధాని స్థాయికి తెచ్చారా? కాంగ్రెస్ పార్టీలో ఇందిరా గాంధీ ప్రధాని పదవిని చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ అన్ని విషయాల్లో మహిళలకు పెద్దపీట వేస్తుందని వివరించారు. మీకు దమ్ము, ధైర్యం ఉంటే పార్లమెంట్ లో మహిళా బిల్లును సెపరేట్ గా ప్రవేశ పెట్టండి.. కాంగ్రెస్ తప్పకుండా మద్దతునిస్తుందన్నారు.

మనం న్యూస్, సంగారెడ్డి ఏప్రిల్ 19 మనం న్యూస్ ప్రతినిధి : అందుకు విరుద్ధంగా కేవలం తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం.. డీ లిమిటేషన్, మహిళా బిల్లులను వాడుతోందన్నారుకాంగ్రెస్ పార్టీ తొలి నుంచి మహిళలకు సరైన ప్రాధాన్యత ఇస్తోందన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు రాజకీయ ప్రాధాన్యం తగ్గించేలా, ఉత్తరాది రాష్ట్రాలకు లాభం చేయడానికి...బీజేపీ డి లిమిటేషన్ బిల్లు పేరిట కేవలం

- మిగతా 2లో..



## విద్యాధరి క్షేత్రంలో కలెక్టర్ పూజలు

వర్గల్ ఏప్రిల్ 19 మనం న్యూస్: శంభుగిరి కొండపై వెలసిన శ్రీ విద్యా సరస్వతి అమ్మవారి సన్నిధిలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి అక్షయ తృతీయ పర్వదినం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమెకు ఆలయ అర్చకులు ఆశీర్వచనలు

- మిగతా 2లో..



## ఎస్సెస్సీ 1982 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం

### హాజరైన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి ఏప్రిల్ 19 మనం న్యూస్ ప్రతినిధి : స్నేహానికన్న మిన్న లోకాన లేదురా అని ఎమ్మెల్యేచింత ప్రభాకర్ పాట పాడారు. ఆదివారం నాడు ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన1982 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని

- మిగతా 2లో..

# తెలంగాణ రైతు సంఘం మూడో మహాసభలు జయప్రదం చేయండి



మనం న్యూస్ కొండాపూర్ ఏప్రిల్ 19 : ఈరోజు కొండాపూర్ మండలంలోని అన్ని గ్రామాలలో రైతుల వద్దకు వెళ్లి మహాసభల జయప్రదం చేయాలని కరపత్రం ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే రాజయ్య సహాయ కార్యదర్శి రమేష్ గౌడ్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో రైతుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ రైతులకు అండగా నిలుస్తున్న సంఘం తెలంగాణ రైతు సంఘం అని వారు అన్నారు ఈ యొక్క మహాసభలకు రాష్ట్ర నాయకులు సంగారెడ్డి జిల్లా మూడవ మహాసభలో ముఖ్య అతిధులు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు వ్యవసాయ శాఖ అధికారులు ఇతర ప్రజాసంఘాల నాయకులు హాజరవుతున్నారు ఈ మహాసభలలో రాబోవు రోజులలో రైతుల సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమాన్ని రూపొందించడం జరుగుతుందని . నూతన జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని కనుకజిల్లాలో ఉన్నటువంటి రైతులందరూ పాల్గొని జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని. అన్నారు. తేదీ ఏప్రిల్ 20 సోమవారం నాడు ఉదయం 11 గంటలకు కొండాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక నందు తెలంగాణ రైతు సంఘం సంగారెడ్డి జిల్లా మూడోమాసభలు ప్రారంభమవుతుంది. అందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో. వెంకటేష్ మధుకర్ రైతులు రాజు సంజీవులు యేసయ్య మానేయ సాయిలు తదితరులు పాల్గొన్నారు

# హరేకృష్ణ మంత్ర ఉచ్చారణతో మారుమోగిన సంకీర్తన

జహీరాబాద్ ఏప్రిల్ 19 మనం న్యూస్: జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ వారి ఆధ్వర్యంలో ఆదివారంనాడు జరిగిన 203వ నగర సంకీర్తన హరేకృష్ణ మహామంత్ర ఉచ్చరణతో మారుమోగింది. జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీ లోని పార్కులో ఏర్పాటు చేసిన నగర సంకీర్తన అక్షయ తృతీయ సందర్భంగా భక్తులు 16 మాలలు జపం చేశారు. 'హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే హరే రామ హరే రామ రామ రామ హరే హరే ' అనే షోడషోప మంత్రాన్ని 1728 సార్లు జపించారు. ఇస్కాన్ గోల్డెన్ టెంపుల్ ప్రతినిధి గోకులేష్ దాస ప్రభుజీ నేత్రుత్వంలో ఈ మహాజప యజ్ఞ కార్యక్రమం కొనసాగింది. అక్షయ తృతీయ రోజున మహామంత్రాన్ని జపించడం ద్వారా పదివేల రెట్ల శక్తిని పొందుతారని, విశేష పర్వదినాలలో ఈ మంత్ర శక్తి అద్వితీయమని పేర్కొన్నారు.



శ్రీల ప్రభుపాద భక్తి వేదాంత స్వామి ఆశీర్వచనలతో అందరూ సుభిక్షంగా ఉండాలనే తలంపుతో రెండున్నర గంటల పాటు ఈ యజ్ఞ క్రతువును చేపట్టినట్లు వారు తెలియజేసారు. ప్రతి వారం వచ్చే భక్తులతో పాటు కాలనీలోని చాలామంది భక్తులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం భక్త బృందం ఆలపించిన కీర్తనలకు నృత్యాలు చేస్తూ తన్మయ్యత్వంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా రతన్ మెడికల్స్ స్థాపించి 31 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రతన్ మెడికల్స్ యజమాని రాంరతన్ సార్డా భక్తులకు ప్రసాదాన్ని వితరణ చేశారు.

**హుగ్గెల్లిలోనూ ఘనంగా 168వ పల్లె సంకీర్తన**

ఇదిలా ఉండగా జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామంలోనూ ఆ గ్రామ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో 168 వ పల్లె సంకీర్తన ఘనంగా జరిగింది. చిన్నారుల హరేకృష్ణ కేరింతల మధ్య గ్రామమంతా శోభాయాత్ర నిర్వహించారు. ఆంజనేయ స్వామి మందిరం నుండి ప్రారంభమైన పల్లె సంకీర్తన మల్లన్న గుడి, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, ఊరడమ్మ దేవాలయాల మీదుగా తిరిగి ఆంజనేయ స్వామి మందిరానికి చేరుకొంది. భక్త బృందం నర్సింహా ప్రణామంతో కార్యక్రమం ముగించారు.





# ఎస్ఎస్సి 1982 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం

**మొదటి పేజీ తరువాయి**

ఏర్పాటు చేశారు ఇట్టి కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథులు గా హాజరై మాట్లాడారు. ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ద్వారా స్నేహితులందరూ ఒక్కచోట కలుసుకోవడం సంతోషకరమని. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించడం అభినందనీయమన్నారు. మీతో పాటు చదివిన విద్యార్థులందరూ వివిధరంగాలలో స్థిరపడి ఒక్క చోట కలుసుకోవడం స్నేహానికిఉన్న విలువని. రక్తసంబంధం కన్నా స్నేహితుడే గొప్ప అని కొని ఆడారు. అంతరం చదువులు నేర్పిన గురువులకు శాలువా పూలదండలతో సత్కరించి గురువుల ఆశీర్వాదం పొందారు. ఈ సమ్మేళన కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన మిత్రులు రమేష్. చింతగోపాల్. అశోక్ కుమార్. శ్రీనివాస్. అమ్రాది మల్లికార్జున్. కరుణాకర్ .లింగం. మేడం కృష్ణ. పద్మలత. గీత. మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు.



# మహిళా బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకం కాదు

**మొదటి పేజీ తరువాయి**

ఓట్ల రాజకీయం చేస్తోందన్నారు.మహిళా బిల్లుకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం అంటూ బురద జల్లే ప్రయత్నం చేస్తోందన్నారు. తెలంగాణలో మహిళలను కోటీశ్వరులను చేసేలా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన సాగుతోందన్నారు.వచ్చే సమావేశాల్లో మహిళా బిల్లును సెపరేట్ గా ప్రవేశ పెట్టాలి. లేని పక్షంలో మహిళల హక్కులను సాధించుకునేలా పోరాటం చేస్తాం అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సదాశివ పేట మున్సిపల్ ఛైర్ పర్సన్ మునిపల్లి అంజమ్మ, సంగారెడ్డి మున్సిపల్ ఛైర్ పర్సన్ కూన వనిత, సదాశివపేట వైస్ ఛైర్ పర్సన్ శిరీష, సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మునిపల్లి సత్యనారాయణ, కూన సంతోష్, కిరణ్ గౌడ్, చిరు, సిద్దన్న, మోతీ లాల్ నాయక్, బుచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాధరి క్షేత్రంలో కలెక్టర్ పూజలు

**మొదటి పేజీ తరువాయి**

అందించగా, ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారి శేష వస్త్రాలతో సత్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... హాల్లాదకర వాతావరణంలో ఆనతి కాలంలోనే ఎంతో అభివృద్ధి చెంది అత్యంత వైభవంగాజిల్లుతున్న అమ్మవారిని దర్శించుకోవడం సంతోషకరంగా ఉందన్నారు.

# రాజకీయాల్లో ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత కల్పించాలి

**వైశ్య కార్పొరేషన్ కు నిధులు కేటాయించాలి**

**రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, ఆర్యవైశ్య మహాసభఅధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ**

వర్గల్ ఏప్రిల్ 19 మనం న్యూస్: ప్రభుత్వాలు రాజకీయాల్లో ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత కల్పించాలని, రాష్ట్రంలో ఆర్య వైశ్యులు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని, వైశ్య కార్పొరేషన్కు నిధులు కేటాయించాలని, రాష్ట్ర పారిశ్రామిక సంస్థ మాజీ చైర్మన్, ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లా నాచగిరి శ్రీలక్ష్మి నృసింహ క్షేత్రంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శ్రీ కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. సేవా కార్యక్రమాల్లో నిత్యం ముందుంటున్న ఆర్య వైశ్యులకు సామాజిక భద్రత అవసరం కాగా, ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చుని తెలిపారు. ప్రధానంగా చట్టసభల్లో రాజకీయ ప్రాతినిథ్యం లోపించిందని, దీనిని దృష్టిలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆర్య వైశ్యులు ముందుండాలని ఆకాంక్షించారు. పేద ఆర్యవైశ్య యువత, విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తుండగా, వైశ్య కార్పొరేషన్ కు నిధులు కేటాయించి పేద ఆర్యవైశ్యులను ఆదుకోవాలని కోరారు. అయితే ఆర్యవైశ్య మహాసభ నేతృత్వంలో సామాజిక, రాజకీయ, ఆర్థిక, సంక్షేమ అంశాలు ప్రధాన డిమాండ్ గా ప్రభుత్వం ముందు ఉంచుతున్నట్లు చెప్పారు. ఆర్యవైశ్య మహిళలు సైతం సేవా, ఆధ్యాత్మిక, ధార్మిక రంగాల్లో ముందుంటున్నట్లు వివరించారు. కాగా మొదటగా ఆర్యవైశ్య జిల్లా మహిళా విభాగం రూపొందించిన శ్రీ వాసవి మాత పారాయణం పుస్తకాన్ని ఆవిష్కరించగా, ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త, రాష్ట్ర మహాసభ కార్యదర్శి శ్రీనివాస్ గుప్త, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నాకర్ గుప్త, అన్నదాన సత్ర చైర్మన్ కొమురవెల్లి శంకరయ్య గుప్త, మండల శాఖ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంకటయ్య గుప్త, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గుప్త, ప్రధాన కార్యదర్శి హరినాథ్ గుప్త, మహిళా విభాగం జిల్లా అధ్యక్షులు మాధవి గుప్త, ప్రధాన కార్యదర్శి లతా గుప్త తదితరులు పాల్గొన్నారు.



# సేవకు ప్రతిరూపం ఆర్యవైశ్య మహాసభ : అమరవాది లక్ష్మీ నారాయణ



సేవకు ప్రతిరూపం ఆర్యవైశ్య మహాసభలు ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం నాడు గజ్వేల్ పట్టణానికి వచ్చిన సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ పట్టణ,మండల కమిటీ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ కు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు అండగా ఆర్యవైశ్య మహాసభ ఉంటుందని, ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి,నాచారం దేవస్థానం డైరెక్టర్,ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు జగ్గాయగారి శేఖర్,పట్టణ అధ్యక్షులు అత్తెల్లి శ్రీనివాస్,గోలి సంతోష్,మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికై మొదటిసారి గజ్వేల్ వచ్చిన సందర్భంగా వారికి చిరు సన్మానం చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గంప శ్రీనివాస్,అయిత రత్నాకర్,జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు,జిల్లా ప్రధాన కార్యదర్శి సముద్రాల హరినాథ్, నవీన్ కుమార్,కొమరవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, ఏఎంసీ డైరెక్టర్లు మహంకాళి శ్రీనివాస్, ఉప్పల శ్రీనివాస్, కిరాణా అసోసియేషన్ అధ్యక్షులు సిద్ధి బిక్షపతి, అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్, వాసవి క్లబ్ అధ్యక్షులు గంగిశెట్టి వెంకటేశం, కొమరవెల్లి శంకరయ్య, సూర ఆంజనేయులు,ఉప్పల కృష్ణమూర్తి,ఉమేష్,కైలాస ప్రశాంత్, కాశీనాథ్, నేతి సంతోష్ , ప్రసాద్,నితీష్, సంతోష్,ఆర్యవైశ్య నాయకులు,యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు




## ఘనంగా ఎస్సీ కార్పోరేషన్ మాజీ ఛైర్మెన్ వై నరోత్తం జన్మదిన వేడుకలు

జహిరాబాద్ ఏప్రిల్ 19 మనం న్యూస్ : ఎస్సీ కార్పోరేషన్ మాజీ ఛైర్మెన్ వై.నరోత్తం జన్మదినం సందర్భంగా ఆదివారంనాడు అతని క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో జన్మదిన కేక్ కట్ చేసి, ఒకరినొకరు తినుపించుకుని, అతని జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ యాదవ్ కురుమ, పార్టీ నాయకులు ఎస్ గోపాల్, చిన్నారెడ్డి, భీంరావు నాయక్, మాజీ సర్పంచులు స్వామి దాస్, శంకర్,శివరాజ్ పాటిల్, జగదీశ్వర్, సిద్దన్న పాటిల్,బి రాజు,జి నర్సిములు,పెంటన్న, ఎంఎ గఫార్, జి మల్లేశం, కవిరాజ్, వీర్ శెట్టి,ప్రేమ్ కుమార్,చెంగల్ జైపాల్ ముదిరాజ్, నర్సిములు, బి.దిలీప్, పవన్ రాథోడ్, నబీ సాబ్, రాంశెట్టి, సిఎం అశోక్ రెడ్డి, ఎస్ రాములు, స్వామిదాస్, ప్రశాంత్, శ్రీనివాస్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నగర సంకీర్తన శోభాయాత్రతో ప్రారంభమైన హిందూ సమ్మేళనం

జహీరాబాద్ ఏప్రిల్ 19 మనం న్యూస్: సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తూ హైందవ జాతిని జాగృతపరచే దిశగా ఆదివారం నాడు స్థానిక శాంతినగర్ హనుమాన్ మందిరంలో ఏర్పాటు చేసిన హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ వారి బృందం నగర సంకీర్తన చేస్తూ, శోభయాత్రను ప్రారంభించింది. హౌసింగ్ బోర్డు కాలనీలోని హనుమాన్ మందిరం నుండి ప్రారంభమైన శోభాయాత్ర పార్కు, శాంతినగర్ వీధుల గుండా సాగి సభాస్థలికి చేరుకొంది. ఆరంభంలో బర్దిపూర్ ఆశ్రమం 1008 మహా మండలేశ్వర్ సిద్దేశ్వరానంద మహారాజ్ ఆశీర్వచనాలు అందజేశారు. మనిషి యొక్క మతి ద్వారానే మతం ఉద్భవించిందని, మనిషి ప్రవర్తన ద్వారా



మత విశ్వాసాలు ప్రతిబింబిస్తాయని అన్నారు. సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తూనే హిందూ జాతిని జాగృతం చేస్తున్న హరేకృష్ణ మూమెంట్ బృందాన్ని ఆయన ఈ సందర్భంగా ఆయన అభినందించారు. అనంతరం దుద్యాల ఆశ్రమ పీఠాధిపతి సర్వేశ్వరాంబికా మహారాజ్ ఆధ్వర్యంలో సమ్మేళనం కొనసాగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు నర్సింహారెడ్డి, సగ్గం అశోక్ తదితరులు నిర్వహణ కార్యక్రమం చేపట్టారు. పిమ్మట అన్న మహాప్రసాదం వితరణ చేశారు.



## కావేరికి అగ్రిటెక్ ఇన్నోవేషన్ అవార్డు

వర్గల్ ఏప్రిల్ 19 మనం న్యూస్: అగ్రిటెక్ ఇన్నోవేషన్ అవార్డు కావేరి యూనివర్సిటీకి లభించింది. ఈ అవార్డును రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతులమీదుగా కావేరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ప్రవీణ్ రావు అందుకున్నారు. అగ్రిటెక్ రంగంలో కావేరి యూనివర్సిటీ నిరంతర పరిశోధన, కృత్రిమ మేధస్సు, డేటా సైన్స్, ప్రీసిషన్ పార్మింగ్, రోబోటెక్స్ లతోపాటు స్థిరమైన వ్యవసాయ పద్ధతులతో నూతన పరిష్కారాలను అభివృద్ధి చేస్తూ వ్యవసాయ రంగంలో వాస్తవ సమస్యలకు సమాధానాలు అందిస్తుందన్నరు. ఈ అవార్డు రావడం యూనివర్సిటీ విద్యా, పరిశోధన ఆవిష్కరణ పట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనం అని వైస్ ఛాన్సలర్ ప్రవీణ్ రావు పేర్కొన్నారు. అలాగే విద్యార్థులను సాధికారత చేయడం రైతులకు మద్దతు అందించడం వ్యవసాయ రంగానికి ప్రయోజనకరమైన సాంకేతిక పరిష్కారాలను అందించడంలో యూనివర్సిటీ కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు

నంగునూరు, ఏప్రిల్ 19 మనం న్యూస్ : సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటయింది. ఆదివారం నిర్వహించిన సంఘం సమావేశంలో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షునిగా సంగు శివరాం, గౌరవ సలహాదారుగా సంగు ఆంజనేయులు ఎంపికయ్యారు. నూతన అధ్యక్షునిగా సంగు రమేశ్, ఉపాధ్యక్షునిగా: యంజాల రమేశ్ , ప్రధాన కార్యదర్శిగా వడ్డేపల్లి శ్రీధర్, కోశాధికారిగా సంగు బాలకిషన్, కార్యదర్శిగా సంగు మధు, పాలకవర్గ సభ్యులుగా కారంపూరి మల్లేశం,యంజాల భాను, సంగు రాకేశ్, పంతం శ్రీనివాస్, సంగు శ్రీనివాస్, కొక్కుల నరేశ్ కందికట్ల కనకయ్య, యంజాల రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎంపికైన కార్యవర్గాన్ని పద్మశాలి సామాజికవర్గ సభ్యులు, నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ పద్మశాలి సమాజ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.





## మృతుల కుటుంబాలకు గోవర్ధన్ రెడ్డి భరోసా

### బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేత

గుమ్మడిదల ( మనం న్యూస్ ) ఏప్రిల్ 19: గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ గ్రామానికి చెందిన కమ్మరి నాగమణి, ఆలకుంట ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినందున ఆదివారం నాడు బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు, సి జి ఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి బాధ్యత కుటుంబాలను పరామర్శించారు. బాధ్యత కుటుంబాలతో మాట్లాడి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేసి ధైర్యం చెప్పారు. ఆపద సమయంలో తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చాకలి ప్రకాష్, శ్రీనివాస్, దయానంద్, తలారి దయానంద్, రవి, లక్ష్మణ్, రాజు, గోవర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర సమరయోధుడు లచ్చన్న వర్ధంతి

నంగునూరు ఏప్రిల్ 19 మనం న్యూస్ :- సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో స్వతంత్ర సమరయోధుడు గౌతు లచ్చన్న వర్ధంతి సందర్భంగా నంగునూరు యువత ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గౌతు లచ్చన్న గారు స్వాతంత్ర్య సమరంలో చూపిన త్యాగాలు, పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. దేశం కోసం ఆయన చేసిన సేవలను ఎప్పటికీ మరవలేమని, యువత ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. అలాగే సమాజ అభివృద్ధి, దేశభక్తి భావనలు ప్రతి ఒక్కరిలో పెంపొందించాలని, ఇటువంటి మహనీయుల జ్ఞాపకాలను తరతరాలకు తెలియజేయడం మన బాధ్యత అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అనరాజు నాగరాజు, దేవులపల్లి ఐలయ్య, కొండిల్ల రాజు, దేవులపల్లి శ్రీకాంత్, సోప్పరి రమేష్, కోల స్వామి తదితరులు పాల్గొన్నారు.



# బిఎల్‌ఓలకు సర్ మ్యాపింగ్‌పై శిక్షణ

జహీరాబాద్ ఏప్రిల్ 19 మనం న్యూస్ : జహీరాబాద్ పట్టణంలోని 65వ నెంబరు జాతీయ రహదారి పక్కన గల ఆచార్య డిగ్రీ కళాశాలలో సర్ ( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ) పై జహీరాబాద్ నియోజకవర్గ బిఎల్ఓలకు, సూపర్ వైజరులకు ఒక రోజు శిక్షణను మాస్టర్ ట్రేనర్లు కలిసి అందించారు. మొత్తం 314 మంది బిఎల్ఓ లు 60 మంది సూపరు వైజర్లు శిక్షణ ను పొందారు.ఈ శిక్షణలో పలు అంశాలు హౌస్ టు హౌస్ ను (ఇట్టింటికీ) సందర్శించడం జరిగింది. 2025 ఓటర్ లిస్టును 2002 ఉన్న ఓటరు లిస్టుతో మ్యాపింగ్ చేయడం, మరణించిన వారి ఓట్లను ఓటరు జాబితా నుంచి పూర్తిగా తొలగించడం జరిగింది. ఒకే ఇంటికీ సంబంధించిన ఓట్లు వేరే పోలింగ్ కేంద్రాల



ఓటరు జాబితాలో ఉంటే అలాంటి వారి పేర్లను ఒకే పోలింగ్ కేంద్రానికి సంబంధించిన ఓటరు జాబితాలో ఉండేలా చూడాలని సూచించారు. షిఫ్టింగ్ అయిన వారిని పూర్తిగా తొలగించాలని సూచించారు. 18 సంవత్సరాల వయస్సు నిండిన వారిని నమోదు చేయడం, తదితర స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కు సంబందించిన విషయాలపై మాస్టర్ ట్రేనర్లు కలిసి బిఎల్ఓలకు సూపర్ వైజర్లకు ప్రత్యేకించి అవగాహన కల్పించారు. మాస్టర్ ట్రేనర్లు తులసిరామ్ రాథోడ్, బాలయ్య,వెంకట్ రెడ్డి,ఆనంద్, శ్రీశైలం,తుకారామ్ చవ్హాన్, సంగమేశ్వర్, బాగయ్య, జైపాల్, జైసింగ్ చవ్హాన్, సంజీవ్ కుమార్ లు కలిసి శిక్షణను అందించారు.

# రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## ఈనెల 21న చలో కలెక్టరేట్ విజయవంతం చేయాలి



నంగునూరు, ఏప్రిల్ 19 మనం న్యూస్ : గత ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నిక మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రెడ్డి సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా నాయకుడు, నంగునూరు మండల అధికార ప్రతినిధి బూసిరెడ్డి నరోత్తమ రెడ్డి డిమాండ్ చేశారు. నంగునూరు మండల కేంద్రంలో ఆదివారం విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోక పోవడం విచారకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మాట ఇచ్చి ఇప్పటివరకు ఏర్పాటు చేయకుండా రెడ్డి సామాజిక వర్గాన్ని మోసం చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రూ.అయిదు వేల కోట్ల కార్పస్ ఫండ్(మూల ధన నిధి)తో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని 2023 ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినప్పటికీ రెడ్డి కార్పొరేషన్ చేయకుండా తాత్సారం చేస్తోందని విమర్శించారు. ఉలుకు పలుకు లేకుండా వ్యవహరిస్తున్న ప్రభుత్వ తీరు సరైంది కాదన్నారు. కూలి పని చేస్తే తప్ప పూట గడవని వారు ఎంతోమంది రెడ్డి సామాజిక వర్గంలో ఉన్నారని చెప్పారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు దశల వారీగా ఉద్యమం చేస్తామని చెప్పారు. దీంట్లో భాగంగానే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ రేపు (ఈ నెల 21)వ తేదీన ఛలో కలెక్టర్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రేపు జరిగే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జిల్లా నలుమూలల రెడ్డి నాయకులు, యువకులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.

# చలివేంద్రాలను ప్రారంభించిన ఉప్పల శ్రీనివాస్




గజ్వేల్ ఏప్రిల్ 19 మనం న్యూస్. బాచుపల్లి చుట్టుపక్కల ప్రాంతంలో ఐదు చలివేంద్రాలను ప్రారంభించిన ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్. బాచుపల్లి చుట్టుపక్కల ప్రాంతాల్లో ఐవిఎఫ్ మరియు వాల్యూమేడ్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ప్రజల దాహార్తిని తీర్చే విధంగా చలిగేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఉప్పల శ్రీనివాస్ తెలిపారు. ఎండాకాలంలో ప్రతి ఒక్కరూ ప్రయాణం చేయడం వల్ల దాహానికి గురవుతారని వారి దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. బాచుపల్లి చుట్టుపక్క గంటలో ఐవిఎఫ్ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడంలో కీలకపాత్ర వహించిన వంగపల్లి నవీన్ కుమార్ ను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. అనంతరం ఆయా ప్రాంతాల్లోని చలివేంద్రాల వద్ద సుమారు 1000 మందికి మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్లు వీరేందర్ రెడ్డి , రవి కిరణ్ , సుజాత , టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగ రాయ ప్రసాద్ , కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి , మరియు నాయకులు ఐవిఎఫ్ రాష్ట్ర యూత్ అధ్యక్షులు కట్ట రవి , ఐ వివిఎఫ్ గ్రేటర్ హైదరాబాద్ యూత్ అధ్యక్షులు మరియు బాచుపల్లి సంఘం అధ్యక్షులు వంగపల్లి నవీన్ కుమార్ , ఐ వి ఎఫ్ బాచుపల్లి సభ్యులు జాయింట్ సెక్రెటరీలు విద్యాసాగర్ , వినయ్, వైస్ ప్రెసిడెంట్ సురేష్, సభ్యులు కిరణ్ ,శ్రవణ్, మహిళా విభాగం సభ్యులు, వాల్యూమేడ్ హాస్పిటల్ అధినేత సతీష్ తో పాటు పాల్గొన్నారు.

# శేరిరాంరెడ్డిగూడెంలో సమైక్య భవనం నిర్మాణం



చౌటకూర్ ఏప్రిల్ 19 (మనం న్యూస్) చౌటకూర్ మండలం శేరిరాంరెడ్డిగూడెం గ్రామంలో మహిళా సమైక్య భవన నిర్మాణ పనులను ఆదివారం ఉప సర్పంచ్ చింత చంద్రయ్య ప్రారంభించారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ సమైక్య సంఘానికి మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.10 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. మంత్రి సహకారంతో గ్రామాన్ని అన్నీ రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు పనిచేస్తున్నామన్నారు. గ్రామ మహిళా సంఘం సభ్యులు ఒక చోట కూర్చుని సమావేశాలు, తీర్మానాలు చేసేందుకు ఈ భవనం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు మన్నె అనితవినయ్కుమార్, వార్డు సభ్యులు, చింత అంజనేయులుముదిరాజ్, బైరు సంతోష్, కాంగ్రెస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు కలాలి రంగాగౌడ్, నాయకులు ఎర్ర నాగభూషణం. దుబాషి శ్రీనివాస్, లక్ష్మీ. బైరు వీరమ్మ, ఎంపల్లి కేశవులు, వీఆర్ఏ వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## సంత రోడ్డుకు మరమ్మతులు చేయించిన కౌన్సిలరు నరేష్ గౌడ్

జహీరాబాద్ ఏప్రిల్ 19 మనం న్యూస్: వార్డు అభివృద్ధి కోసం ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను ఒకొక్కటిగా అమలు చేసి వార్డును సమూలంగా అభివృద్ధి చెయ్యడమే తమ లక్ష్యమని ఆ వార్డు కౌన్సిలరు ప్రతినిధి నరేష్ గౌడ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కల్పించడం జరిగింది. అందులో భాగంగా రంజోల్ ప్రధాన రహదారిపై నిర్వహించే వారాంతపు సంతతో రాకపోకలు సాగించే వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రమాద నివారణ చర్యలో భాగంగా సంగమేశ్వర స్వామి పాలిటెక్నిక్ రహదారిని చదును చేసి, రాబోయే వారాంతపు సంత అక్కడికి మార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక రూరల్ ఎస్ఐ ఎం కాశీనాథ్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, కౌన్సిలరు ప్రతినిధి నరేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.




## ఎస్సీ కార్పోరేషన్ మాజీ ఛైర్మెన్ వై నరోత్తంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

జహీరాబాద్ ఏప్రిల్ 19 మనం న్యూస్: ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ వై నరోత్తంకు జహీరాబాద్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు, మాజీ కౌన్సిలరు నామా రవికిరణ్ గుప్తా, కౌన్సిలరు ప్రతినిధి మజ్జిగ విశ్వేశ్వర్, నాయకులు నరేష్ రెడ్డి, నిఖిల్ ముదిరాజ్,విశాల్, మొహమ్మద్ ఖాజా, తదితరులు ఉన్నారు.

## దెబ్బతిన్న రోడ్డుకు మరమ్మతులు చేయించిన సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి

జహీరాబాద్ ఏప్రిల్ 19 మనం న్యూస్: జహీరాబాద్ మండలం లోని ఆల్గోల్ గ్రామ ఒకటో నెంబరు వార్డు చిన్నకుంట ప్రాంతంలోని ప్రధాన రహదారిని ఆ గ్రామ సర్పంచి చల్లా శ్రీనివాస్ రెడ్డి బాగు చేయించారు. ఒకటో వార్డుకు వెళ్ళాలన్నా గుంతలతో నిండిన రోడ్డు దర్శనమిచ్చేది. ఈ రోడ్డు గుండా వచ్చి పోయే వాహన చోదకులకు, ప్రధానంగా పాదచరులకు అనేక ఇబ్బందులకు గురి కావలసి వచ్చేది. ఈ విషయాన్ని స్థానికులు గ్రామ సర్పంచి చల్లా శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే స్పందించిన సర్పంచి జేసిబితో చదును చేయించారు. అవసరమైన చోట మొరం మట్టితో పెద్ద పెద్ద గుంతలును పూడ్చడం జరిగింది. దీంతో స్థానికులు తమ హర్షం వ్యక్తం చేశారు. ఇన్ని రోజులు మరమ్మతులకు నోచుకోని రోడ్డును తక్షణంగా బాగు చేయించిన సర్పంచికీ తమ కృతజ్ఞతలు తెలిపారు.





## మహిళా బిల్లు వ్యతిరేకించడంపై బిజెపి నేతల నిరసన

పాలకీడు ఏప్రిల్ 19 (మనం ప్రతినిధి) : మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రామావత్ నరి నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం పార్లమెంటులో మహిళా బిల్లుని వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీ దాని మిత్రపక్షాలు ఇండి కూటమి మహిళా బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందకుండా 2/3 వ వంతు మెజారిటీ రాకుండా అడ్డుకోవడంలో కీలకపాత్ర వహించిన కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ చర్య మహిళా లోకం కి చేసిన ద్రోహం ఈ ద్రోహానికి నిరసనగా భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో మహిళ లోకం కాంగ్రెస్ పార్టీకి దాని మిత్ర పక్షాలైన ఇండి కూటమికి తగిన బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సురోజు ఉపేందర్ చారి, మండల సీనియర్ నాయకులు కుందూరు మట్టారెడ్డి, మండల నాయకులు మేకల శ్రీను, మండల ఉపాధ్యక్షులు బెజ్జం సైదులు, దళిత మోర్చా మండల మాజీ అధ్యక్షులు లంజపల్లి నాగరాజు, రాయి గోపాల్,లావుడియా రమేష్ తదితరులు పాల్గొని నిరసన తెలియజేశారు.



## ఘనంగా రాంబాబు గౌడ్ జన్మదిన వేడుకలు

పెన్ పహాడ్ ఏప్రిల్ 19 (మనం న్యూస్):మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు ఆప్తమిత్రుడు చనగాని రాంబాబు గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు వేడుకలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాంబాబు గౌడ్ కు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని భవిష్యత్తులో ఉన్నతంగా రాజకీయ పదవులు పొందాలని ఆకాంక్షించారు అనంతరం కేక్ కట్ చేసి అభిమానులకు పంపిణి చేశారు ఈ కార్యక్రమంలో మాజీ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మామిడి సైదులు, వార్డు సభ్యులు ఎడవల్లి సతీష్, గూడపూరి ఉపేందర్, ఒగ్గు క్రాంతి, ఎస్కే నజీర్, కీత సాయి, మామిడి సాకేత్, మామిడి మణికంఠ, కేశ గాని సైదులు, మామిడి నాగరాజు, గండమల్ల సైదులు, మామిడి ప్రవీణ్, మనీ, సన్నాయిల సాయి కుమార్, ఒగ్గు చింటు, మేడి రాజు, ఒగ్గు శ్రీకాంత్, బోల్లెద్దు సంతోష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు

### పండ్లు , జ్యూస్, టోపీల పంపిణీ

నల్లగొండ-ఏప్రిల్ 19( మనం న్యూస్) : నల్లగొండ పట్టణములో రోజు రోజుకు పెరుగుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని శ్రీ సత్యసాయి సేవా సమితి, నల్లగొండ వారి ఆధ్వర్యంలో పట్టణములోని వివిధ దుకాణముల వద్ద హమాలీలకు, కార్మికులకు, పాదచారులకు, పండ్లు జ్యూస్ వర్తకులకు టోపీలు పంచడం జరిగింది. ఈ నాటి సేవా కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ విశ్వేశ్వర్,తుకారాం, మల్లికార్జున్, వంశీ, శివ కుమార్, శ్రీనివాస్, కంచర్ల విజయ రెడ్డి , చంద్రిక, పులందర్ పాల్గొనారు.

## తెలంగాణ విభజనను భారత్-పాక్ విభజనతో పోల్చడమా?

### తేజస్వీ సూర్యపై నామ రవికిరణ్ నిప్పులు



జహీరాబాద్ ఏప్రిల్ 19 మనం న్యూస్: తెలంగాణ ఏర్పాటుపై బీజేపీ నేతలు మరోసారి తమ అక్కసును వెళ్లగక్కారని బీఆర్ఎస్ నాయకుడు నామా రవికిరణ్ గుప్తా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పార్లమెంటు సాక్షిగా తెలంగాణ ఆవిర్భావంపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. తెలంగాణ విభజనను భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చడం అత్యంత మూర్ఖత్వమని, ఇది తెలంగాణ అస్తిత్వాన్ని అవమానించడమేనని రవికిరణ్ గుప్తా మండిపడ్డారు. తెలంగాణ లక్షలాది మంది ప్రజల సుదీర్ఘ పోరాటం, ఎంతోమంది బలిదానాల ఫలితం. అలాంటి పవిత్రమైన ఉద్యమాన్ని కించపరచడం బీజేపీ నాయకులకు అలవాటుగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదే సభలో ఉన్న తెలంగాణకు చెందిన ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు, తమ ప్రాంతాన్ని అవమానిస్తుంటే మౌనంగా ఉండటం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. కనీసం తోటి ఎంపీని అడ్డుకోవడంలో లేదా తప్పును సరిదిద్దడంలో వారు విఫలమయ్యారని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడిన తేజస్వి సూర్య వెంటనే తెలంగాణ సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని నామా రవికిరణ్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పాటును తక్కువ చేసి మాట్లాడటం అంటే.. ఇక్కడి ప్రజల ఆకాంక్షలను, అమరవీరుల త్యాగాలను అవమానించడమే. బీజేపీ తన వైఖరిని మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెప్తారని నామా రవికిరణ్ గుప్తా పేర్కొన్నారు.



## మహిళా బిల్లుకు కాంగ్రెస్ మద్దతు తెలిపింది

### దక్షిణాది రాష్ట్రాలను దెబ్బతీసే డి లిమిటేషన్ను మాత్రమే వ్యతిరేకం

**మహిళల అభివృద్ధికి అప్పుడు ఇప్పుడు పాటుపడేది కాంగ్రెస్**

**కుల మతాలతో రాజకీయం చేసే బీజేపి కాంగ్రెస్ పై కుట్ర**

**జిల్లా డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య**

సూర్యాపేట ఏప్రిల్ 19 (మనం ప్రతినిధి) : కాంగ్రెస్ పార్టీ మహిళా బిల్లుకు వ్యతిరేకం కాదని దక్షిణాది రాష్ట్రాలను దెబ్బ తీసే డిలిమిటేషన్ బిల్లుకు మాత్రమే వ్యతిరేకమని సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య పీసీసీ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు అన్నారు. కాంగ్రెస్, మిత్రపక్షాలపై బురద చల్లేందుకు బీజేపీ ప్రభుత్వం మహిళా బిల్లు వీగిపోవడానికి కారణం కాంగ్రెస్ పార్టీ అనడాన్ని ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... బిజెపి ఆధ్వర్యంలో మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటు డిలిమిటేషన్ బిల్లు డ్రామా ఆడారని అన్నారు.మహిళా రిజర్వేషన్ బిల్లు ఇప్పటికిప్పుడు తీసుకొచ్చి చేయడంలో బిజెపి ఆంతర్యం ఏమిటో చెప్పాలన్నారు. 2023 లోనే పెట్టిన మహిళా బిల్లు ప్రస్తుతం పాస్ కాదని తెలిసి కాంగ్రెస్ ను బధనం చేసేందుకు బిజెపి కుట్రలు పన్నుతుందన్నారు. బిజెపి ఎన్నికలప్పుడే డ్రామా ఆడుతుందని అందులో భాగమే మహిళా బిల్లు అని ధ్వజమెత్తారు. మహిళలపై ప్రేమ ఉంటే 248 పార్లమెంటు స్థానాల్లో 31 మంది మహిళలకు, 106 రాజ్యసభ స్థానాల్లో 18 మంది మహిళలకు మాత్రమే అవకాశం ఎందుకు ఇచ్చారని అన్నారు. మహిళ బిల్లు ఒక్కటే ప్రవేశపెడితే కాంగ్రెస్ మిత్రపక్షాలు తప్పకుండా మద్దతు ఇస్తుందన్నారు.మహిళా బిల్లు వీగిపోవడానికి ప్రధాన కారణం బిజెపి పార్టీ అని బిజెపి అంటేనే మనువాద, మహిళలకు వ్యతిరేకమైన పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాలు ఓ పెద్ద దుర్మార్గాన్ని అడ్డుకున్నాయని బిజెపి కులం మతం పేరుతో అధికారంలోకి వచ్చింది తప్ప మహిళలకు చేసింది ఏమి లేదన్నారు.మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. విద్యా హక్కు చట్టం తీసుకురావడంతో పాటు భూ సంస్కరణలు తెచ్చి రాజాభరణం రద్దు చేసిన చరిత్ర కాంగ్రెస్ దే అన్నారు. ఒక మహిళ ప్రధానిగా ఇందిరాగాంధీ, లోక్సభ స్పీకర్ గా, మహిళ యూపీఏ చైర్మన్గా మహిళలను చేసిన ఘనత కాంగ్రెస్ దే అని స్పష్టం చేశారు.దక్షిణ భారత రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం బిజెపి చేసిందని మహిళా హక్కుల కోసం పోరాడుతున్న పార్టీ కాంగ్రెస్ అని బిజెపి దుష్ప్రచారని ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. మహిళలపై బిజెపి పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ప్రత్యేక పార్లమెంటు సమావేశాన్ని ఏర్పాటు చేసి కేవలం మహిళ బిల్లును మాత్రమే ప్రవేశపెడితే కాంగ్రెస్ మిత్ర పక్షాలు కచ్చితంగా మద్దతు ఇస్తాయని పేర్కొన్నారు.మహిళ బిల్లు వీగిపోవడానికి కాంగ్రెస్ పార్టీ కారణమంటూ బిజెపి చేస్తున్న దుష్ప్రచారని ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజద్ అలి, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, ఛివ్వేంల మండల పార్టీ అధ్యక్షుడు దారావత్ వీరన్న నాయక్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, జిల్లా కాంగ్రెస్ వాణిజ్య సెల్ చైర్మన్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి, మున్సిపల్ కౌన్సిలర్ నాగుల వాసు, జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెన్న మధుకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అన్నమయ్య రాము, సేవాదళ్ చీఫ్ ఆలేటి మాణిక్యం, మున్సిపల్ కౌన్సిలర్ చిలుముల సునీల్ రెడ్డి, వెక్నన్ని శేఖర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు గడ్డం వెంకన్న, చెంచల నిఖిల్, నరేందర్ నాయుడు, పెద్దమాము శ్రీరాములు, నాగు నాయక్, సాజిద్ నీడ్స్, యల్కపల్లి వెంకన్న, వెంకటయ్య, రవి నాయక్, కారింగుల రాజబాబు, వాసు నాయక్ తదితరులు పాల్గొన్నారు.